News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :20 | ఖమ్మం | సోమవారం, మార్చి 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం





# బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర



- భారాస, భాజపాలది తొండి వాదన
- రైతన్నలు.. నేతన్నలకు సమప్రాధాన్యం
- ఆసిఫాబాద్ వైద్యకళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- పద్మశాలి మహాసభలో సీఎం రేవంత్

వెనకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా మొగ్గలోనే తుంచేయాలనే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బలహీనవర్గాలకు రిజర్వేషన్లు వస్తే అధికారంలో వాటా అడుగుతారని భావించి భారాస, భాజపాలు కులగణన లెక్క తప్పని తొండివాదన తెస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కులగణనకు పునాదిరాయి పడితే.. పురిట్లోనే గొంతు నొక్కాలని కొందరు కుట్ర చేస్తున్నారన్నారు. దీన్ని తిప్పికొట్టి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ అమలుచేసి చూపిస్తామని సీఎం ప్రకటించారు. బీసీల లెక్క పక్కాగా తేలి.. చదువులు.. ఉద్యోగాలు.. రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానంచేస్తే అది కేంద్రం మెడపై కత్తిలా వేలాడుతుందని అడ్డుకుంటున్నారన్నారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ మహాసభల ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కులగణన చేపట్టిన ముఖ్యమంత్రికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మహాసభ ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆయన్ను సన్మానించింది. ఈ సందర్భంగా రేవంత్ స్వయంగా మగ్గం నేశారు. అనంతరం సభలో మాట్లాడారు.

వివరాలు 2లో..

అందరి ఆశీర్వాదంతో సీఎం అయ్యాను. నాకు ఏ చింతాలేదు.. ఉన్నదల్లా ప్రజలకు ఏదైనా చేయాలనే తపన.. నేను ఆశిస్తున్నది మీ అభిమానం.. మీకోసం నిరంతరం పనిచేస్తా.. అభివృద్ధిలో భాగస్వామినవుతా.. సీఎం రేవంత్

# న్యూజిలాండ్‌పై ఘన విజయం..

## టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ

- 4 వికెట్ల తేడాతో ఇండియా విన్
- 252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన
- రాణించిన హిట్ మ్యాన్... కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్



టీమ్ఇండియా అదరగొట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత్ ఆరు బంతులు మిగిలుండగానే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (76బీ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సలు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. విరాట్ కోహ్లీ (1) తీవ్ర నిరాశపర్చాడు.

వివరాలు 2లో..



# విజయశాంతికి ఎమ్మెల్సీ టికెట్

- తెలంగాణలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్...
- తెలంగాణలో ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు
- ఒకటి స్థానం బీఆర్ఎస్ పరం!
- మిగిలిన మూడింటికి కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
- మరో ఎమ్మెల్సీ స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించిన కాంగ్రెస్

వివరాలు 2లో..



# మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే



- పరేడ్ గ్రౌండ్ సాక్షిగా రేవంత్ అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు
- మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు ఇచ్చి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సీఎం, డిప్యూటీ సీఎం గోబెల్స్ ప్రచారంలో ఆరితేరిపోయారని విమర్శలు

వివరాలు 2లో..

# బలహీనవర్గాలకు పెద్దపీట

- తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీటీ నాయుడు, బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ
- ఇద్దరు బీసీలు, ఒక ఎస్సీ నేతకు అవకాశం
- మిత్రపక్షాలైన జనసేన, భాజపాలకు చెరో స్థానం
- పదవీ విరమణ చేస్తున్న వారిలో బీటీ నాయుడికి మళ్లీ పదవి



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు తెదేపా అభ్యర్థులుగా బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మలను పార్టీ ఆదివారం సాయంత్రం ప్రకటించింది. వెనుకబడిన వర్గాలకు చెందిన ఇద్దరికి, ఎస్సీ సామాజికవర్గం నుంచి ఒకరికి అవకాశం కల్పించింది. మిత్రపక్షాలైన జనసేన, భాజపాలకు చెరో స్థానాన్ని కేటాయించింది. జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. నామినేషన్ల దాఖలుకు సోమవారం చివరి రోజు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా,

వివరాలు 2లో..

# ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత

- గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు
- 16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్?లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సహాయక చర్యలు మొదలైన 16వ రోజు ఎట్టకేలకు టన్నెల్? నుంచి ఓ కార్మికుడు మృతదేహాన్ని సహాయక బృందాలు వెలికితీశాయి. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) ముందు భాగంలో డెడ్ బాడీని గుర్తించిన రెస్క్యూ సిబ్బంది.. శిథిలాలను తొలగించి మృతదేహాన్ని బయటకు తీశాయి. ప్రమాద స్థలం నుంచి లోకో ద్వారా డెడ్ బాడీని టన్నెల్ బయటకు తీసుకొచ్చారు.

వివరాలు 2లో..



# బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర

- మొదటి పేజి తరువాయి

పద్మశాలీలకు న్యాయం చేయడమే లక్ష్యం

'కాంగ్రెస్ ప్రభుత్వం మండల్ కమిషన్ వేయకుంటే 27 బలహీన వర్గాలకు రిజర్వేషన్ వచ్చేదా? భారాస ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేలో తేల్చిన బీసీల లెక్క 51 శాతం అయితే మాప్రభుత్వం సామాజిక సర్వేలో 56.33 శాతం అని నిర్ధారించింది. గతంలో ఉన్నత కులాలవారు 21 శాతం అని తేలగా.. మా సర్కారు 15.28 శాతం అని పక్కాలెక్క తేలిస్తే తప్పంటున్నారు. కులగణన సర్వేలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ జోడోయాత్ర సందర్భంగా చెప్పినట్లు రాష్ట్రంలో కులగణన చేశాం. రైతన్నలు, నేతన్నలకు సమప్రాధాన్యం ప్రభుత్వ లక్ష్యం. ఆత్మగౌరవంలోనే కాదు.. త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారు. రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీనే ఇందుకు నిదర్శనం. ఏ అవకాశం వచ్చినా పద్మశాలీలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం. మేం అధికారంలోకి రాగానే కేంద్రంతో చర్చించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐటీహెచ్) ఏర్పాటు చేసి.. దానికి బాపూజీ పేరు పెట్టాం. పద్మశాలీలకు చెల్లించాల్సిన బకాయిలు, విద్యుత్ బిల్లులు, యార్న్ డిపో సహా పలు అంశాలను పరిష్కరించాం. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరల కోసం రూ.600 కోట్ల ఆర్డర్ ఇచ్చాం. తెలంగాణ మలిదశ ఉద్యమంలో టైగర్ ఆలె నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేసింది. గాంధీభవన్‌లో సేవలందించిన రాపోలు ఆనందభాస్కర్‌ను రాజ్యసభకు పంపాం. మాజీ ఎమ్మెల్యే అనిల్‌కు మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చాం. ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు కొండాలక్ష్మణ్ బాపూజీ పేరు పెడతాం. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో సోలాపూర్ పద్మశాలీలు కోరినట్లు భవన నిర్మాణానికి రూ.కోటి నిధులను అందిస్తాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 15 నెలల కాలంలోనే రూ.1600 కోట్ల నేతన్నల బకాయిలు, ఇతర కార్యక్రమాలకు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌కు దక్కుతుందన్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి నరహరి, మాజీమంత్రి హనుమంతరావు, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందిగట్ల స్వామి, రాష్ట్రాధ్యక్షుడు మురళి సహా పలువురు ప్రసంగించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మినరల్ కార్పొరేషన్ ఛైర్మన్ ఇ.అనిల్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత

- మొదటి పేజి తరువాయి

మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్ట్ మార్టం అనంతరం డెడ్ బాడీని మృతుడి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. బయటపడిన డెడ్ బాడీ టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్?గా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. టన్నెల్?లో చిక్కుకుపోయిన మిగితా కార్మికుల కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. టన్నెల్ లోపల క్యాడవర్ డాగ్స్?తో పాటు 157 మంది కార్మికులు, సాంకేతిక నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ చేస్తున్నారు. కాగా, నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర 2025, ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్?లో చిక్కుకుపోయారు.

వెంటనే అప్రమత్తమైన అధికారులు టన్నెల్?లో చిక్కుకుపోయిన కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. టన్నెల్?లో భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్?గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద 16 రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి.

# బలహీనవర్గాలకు పెద్దపీట

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. పొత్తు ధర్మంలో భాగంగా తెదేపా మూడు స్థానాలతో సరిపెట్టుకోవడం, పార్టీలో ఆశావహుల సంఖ్య భారీగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికకు ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృత కసరత్తు చేశారు. ప్రాంతాలు, సామాజికవర్గాలు, పార్టీకి అందించిన సేవలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. పదవీ విరమణ చేస్తున్న ఎమ్మెల్సీల్లో బీటీ నాయుడికి మాత్రమే మళ్లీ అవకాశం దక్కింది. యనమల రామకృష్ణుడు, అశోక్‌బాబు, దువ్వారపు రామారావులతో పాటు పదవికి రాజీనామా చేసిన జంగా కృష్ణమూర్తిలకు వివిధ సమీకరణాల దృష్ట్యా మళ్లీ అవకాశం కల్పించలేకపోయారు.

**ఆపత్కాలంలో అధినేత దూతగా**

పార్టీకి మొదటినుంచీ వెన్నెముకగా నిలిచిన బీసీ, ఎస్సీలకు ఎమ్మెల్సీ పదవుల్లోనూ తెదేపా అగ్ర ప్రాధాన్యమిచ్చింది. మూడు ప్రాంతాలకూ సమ ప్రాధాన్యమిస్తూ రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేసింది. వారిలోనూ ఓ మహిళకు చోటు కల్పించింది. కర్నూలు జిల్లాకు చెందిన బీటీ నాయుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన్ను కొనసాగించాలని నిర్ణయించింది. గత వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి, రాజమహేంద్రవరం జైల్లో ఉంచినప్పుడు.. న్యాయవాది కూడా అయిన బీటీ నాయుడు నిత్యం జైలుకి వెళ్లి ములాఖత్‌లో ఆయన్ను కలిసేవారు. అధినేత సందేశాన్ని పార్టీ నాయకులకు చేరవేసేవారు. అప్పట్లో అందించిన సేవలతోపాటు ఆయన సామాజికవర్గం నుంచి శాసనమండలిలో పార్టీ తరఫున ఇంకెవరూ లేకపోవడం కూడా కలిసొచ్చింది.

మొదటినుంచీ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన బీద రవిచంద్ర యాదవ్.. తెదేపా సంస్థాగత వ్యవహారాల్లో, సార్వత్రిక ఎన్నికల సమయంలో క్రియాశీలకంగా పనిచేశారు. ప్రస్తుతం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. 2015 నుంచి 2021 మధ్య కూడా ఆయన ఎమ్మెల్సీగా పనిచేశారు.

**వైకాపాకు సవాలు విసిరిన గ్రీష్మ**

తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ముద్ర కనిపించింది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ లోకేశ్ టీం సభ్యులుగా ఉన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ప్రాతినిధ్యం దక్కిన యువనేత గ్రీష్మ.. మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన సీనియర్ నాయకురాలు కావలి ప్రతిభాభారతి కుమార్తె. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన గ్రీష్మ ఉన్నత విద్యావంతురాలు. 2014లో తెదేపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ పార్టీలో చాలా చురుగ్గా వ్యవహరిస్తున్నారు. 2019-24 మధ్య తెదేపా విపక్షంలో ఉండగా, వైకాపా నాయకుల దాష్టీకాల్ని, సామాజిక మాధ్యమాల్లో చేసే దాడుల్ని దీటుగా ఎదుర్కొన్నారు. పదునైన వ్యాఖ్యలతో వారిపై విరుచుకుపడుతూ ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. అప్పట్లో మహానాడు వేదికపై నుంచి వైకాపా నాయకుల్ని తొడగొట్టి సవాల్ చేశారు. అది పార్టీ శ్రేణుల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది. గ్రీష్మ ప్రయోగించిన భాషపై కొన్ని విమర్శలు వచ్చినా, ఆ శైలితోనే ఫైర్‌బ్రాండ్‌గా ముద్రపడ్డారు. తెదేపా అధికార ప్రతినిధిగా ఉన్న గ్రీష్మకు.. కూటమి అధికారంలోకి వచ్చాక తొలి విడతలోనే రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ పదవి దక్కింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా పదోన్నతి లభించింది.

**సీనియర్లకు నిరాశ!**

ఎమ్మెల్సీలుగా పదవీ విరమణ చేస్తున్న వారిలో సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఒకరు. ఇప్పటికే యనమల కుటుంబం నుంచి ముగ్గురు పదవుల్లో ఉండటంతో ఆయనకు మళ్లీ కొనసాగింపు ఇవ్వలేకపోయారని సమాచారం. యనమల కుమార్తె దివ్య ప్రస్తుతం తుని ఎమ్మెల్యేగా ఉన్నారు. వియ్యంకుడు పుట్టా సుధాకర్‌యాదవ్ మైదుకూరు ఎమ్మెల్యేగా, ఆయన కుమారుడు, యనమల అల్లుడు మహేశ్ ఏలూరు ఎంపీగా ఉన్నారు. యువతకు ప్రాధాన్యమివ్వాల్సిన పరిస్థితుల్లో ఆయన పేరును పరిగణనలోకి తీసుకోలేదని సమాచారం. దువ్వారపు రామారావు కోసం విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు గట్టిగా పట్టుబట్టినా, శాసనసభలో ఆయన సామాజికవర్గానికి చెందిన గళ్లా మాధవి (గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే) ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఆయనకు కొనసాగింపు ఇవ్వలేదు. జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉండటంతో అదే సామాజికవర్గానికి చెందిన అశోక్‌బాబును పరిగణనలోకి తీసుకోలేదు. బీసీలకు ప్రాధాన్యమిచ్చే క్రమంలోనూ ఆయనకు అవకాశం దక్కలేదు. జంగా కృష్ణమూర్తిని ఇప్పటికే తితిదే ధర్మకర్తల మండలి సభ్యుడిగా నియమించినందున ఆయన పేరును పరిగణనలోకి తీసుకోలేదు. ఇక, రేసులో ప్రముఖంగా వినిపించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వంగవీటి రాధా, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి కేఎస్ జవహర్‌లకూ నిరాశే ఎదురైంది. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.. అవకాశం రాని నేతలు దువ్వారపు రామారావు, అశోక్‌బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీమంత్రి జవహర్, టీడీ జనార్దన్, పార్టీ బ్యాక్ ఆఫీస్ ఇన్‌ఛార్జి మాల్యాద్రిలకు ఫోన్ చేశారు. పార్టీ అభ్యర్థుల్ని ప్రకటించక ముందే వారితో మాట్లాడారు. ఏ కారణం వల్ల వారి పేర్లు ఇప్పుడు పరిగణనలోకి తీసుకోలేదో వివరించి, భవిష్యత్తులో అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి మాటగా తెలిపారు.

# కెనడా కొత్త ప్రధానిగా మార్క్ కార్నీ

కెనడాలో అధికార లిబరల్ పార్టీ నేతగా మార్క్ కార్నీ ఎన్నికయ్యారు. దీంతో తదుపరి ప్రధానిగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాని పదవి నుంచి వైదొలగనున్నట్లు జస్టిన్ ట్రూడో ఈ జనవరిలో ప్రకటించిన నేపథ్యంలో లిబరల్ పార్టీ నూతన సారథి ఎన్నిక అనివార్యమైంది. ఇందులో బ్యాంక్ ఆఫ్ కెనడా మాజీ గవర్నర్ మార్క్ కార్నీ విజేతగా నిలిచారు. 59 ఏళ్ల కార్నీ రెండో స్థానంలో ఉన్న క్రిస్టియా ఫ్రీలాండ్‌ను ఓడించి పార్టీ నూతన సారథిగా ఎన్నికయ్యారు. దీంతో తొమ్మిదేళ్ల ట్రూడో పాలనకు తెరపడినట్లైంది. మొత్తం 150,000 పార్టీ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. కార్నేకు 131,674 ఓట్లు వచ్చాయి. ఇవి 85.9 శాతంతో సమానం. రెండో స్థానంలో ఉన్న క్రిస్టియా ఫ్రీలాండ్ 11,134, కరినా గౌల్డ్‌కు 4,785, ఫ్రాంక్ బేలిస్‌కు 4,038 ఓట్లు వచ్చాయి. డొనాల్డ్ ట్రంప్ నుంచి సుంకాల ముప్పు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ.. కార్నీ 24వ ప్రధానిగా కెనడా పాలన పగ్గాలు చేపట్టనున్నారు.

**ఎవరీ కార్నీ..?**

మార్క్ కార్నీ 1965లో ఫోర్ట్ స్మిత్‌లో జన్మించారు. హార్వర్డ్‌లో ఉన్నత విద్య అభ్యసించారు.

గోల్డ్‌మన్ శాక్స్‌లో 13 ఏళ్లు పనిచేసిన ఆయన.. 2003లో బ్యాంక్ ఆఫ్ కెనడా డిప్యూటీ గవర్నర్‌గా ఎన్నికయ్యారు.



2004లో ఆ బాధ్యతల నుంచి వైదొలగి.. ఆర్థిక మంత్రి పదవిని చేపట్టారు. అనంతరం 2008 ఫిబ్రవరి 1న సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌గా నియమితులయ్యారు.

2008-09 ఆర్థిక సంక్షోభం వేళ.. పరిష్కార మార్గాల్లో కీలక పాత్ర పోషించారు. వడ్డీ రేట్లను సున్నాకు తగ్గించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి అవసరమైన చర్యలను సమన్వయపరచడంలో కీలకంగా వ్యవహరించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

2013లో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్‌గా ఎన్నికైన కార్నీ.. మూడు శతాబ్దాల చరిత్ర కలిగిన ఆ సెంట్రల్ బ్యాంక్‌కు మొట్టమొదటి నాన్-బ్రిటిష్ గవర్నర్‌గా నిలిచారు. అంతేకాదు, జీ7లోని రెండు సెంట్రల్ బ్యాంకులకు నాయకత్వం వహించిన వ్యక్తిగానూ రికార్డుకెక్కారు.

2020లో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను వీడిన ఆయన.. ఐరాస ఆర్థిక, వాతావరణ మార్పుల విభాగం రాయబారిగా సేవలందించారు.

ట్రూడో రాజీనామా ప్రకటన అనంతరం.. లిబరల్స్‌లో ప్రధాని రేసులో ఉన్న నలుగురు అభ్యర్థుల్లో అత్యధిక ఆదరణ పొందారు. దీంతోపాటు ఎక్కువ విరాళాలు సేకరించిన అభ్యర్థిగా నిలిచారు.

ఎన్నడూ ఎన్నికల్లో పోటీ చేయని, కేబినెట్‌లో పనిచేసిన అనుభవం లేని కార్నీ.. కెనడా తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

ఇటీవల మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు, మూసారాంబాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తెలిసిందే. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కనిష్క్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దాంతో తీగల కృష్ణారెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కనిష్క్ రెడ్డి తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. అంతకుముందు, కనిష్క్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## విజయశాంతికి ఎమ్మెల్సీ టికెట్

:తెలంగాణలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిం దే. త్వరలో ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కోసం కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తులు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. తాజాగా ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులతో కాంగ్రెస్ అధిష్ఠానం నేడు జాబితా విడుదల చేసింది. ఇందులో నటి, మాజీ ఎంపీ విజయశాంతి పేరు కూడా ఉంది. విజయశాంతితో పాటు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పేర్కొంది. కాగా, ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కనుండగా... నాలుగు కాంగ్రెస్ కు లభించనున్నాయి. ఈ నేపథ్యంలో, ముగ్గురితో జాబితా ప్రకటించిన ఏఐసీసీ... నాలుగో స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 20న పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని, కాంగ్రెస్ ప్రచారం అంతా బోగస్, డొల్ల అని హరీశ్ రావు విమర్శించారు. నిన్న మీ అబద్ధాలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోయారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు.

## న్యూజిలాండ్‌పై ఘన విజయం..

## టీమ్‌ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ




- మొదటి పేజి తరువాయి

శ్రేయస్ అయ్యర్ (48బీ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (34లి), శుభ్‌మన్ గిల్ (31), అక్షర్ పటేల్ (29), హార్దిక్ పాండ్య (18), రవీంద్ర జడేజా (9లి) పరుగులు చేశారు. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం ఇది మూడోసారి. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా నిలవగా.. 2013లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (63), మైకేల్ బ్రాస్‌వెల్ (53లి) రాణించారు. రచిన్ రవీంద్ర (37), గ్లెన్ ఫిలిప్స్ (34), ఫర్వాలేదనిపించారు. విల్ యంగ్ (15), కేన్ విలియమ్సన్ (11), టామ్ లేథమ్ (14), మిచెల్ శాంట్నర్ (8) పరుగులు చేశారు. నాథన్ స్మిత్ 0 (1) నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 2, వరుణ్ చక్రవర్తి 2, రవీంద్ర జడేజా, షమి చెరో వికెట్ పడగొట్టారు.

## టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్యాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసమే దుశ్చర్యలకు పాల్పడుతున్నారు.

- ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను నిషేధిత మావోయిస్టులు భయ భ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్య.
- ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటన ను విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలు తమ జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతరలను అమర్చుతూ వారు ప్రాణాలు కోల్పోయే విధంగా మూర?పు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మూడు రోజుల క్రితం చత్తీస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుంజం పాండే తన సోదరితో కలిసి ఉట్లపల్లి అటవీ ప్రాంతంలో కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలయ్యి తన కుడి కాలును కోల్పోయింది. సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న చర్ల పోలీసులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమెకు వైద్య చికిత్సలు చేపించడం జరిగిందని తెలిపారు. అమాయకపు ఆదివాసీ ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న మావోయిస్టుల తీరును ఎస్పీ తీవ్రంగా ఖండించారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కు విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంటే, నిషేధిత మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

# ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు ఆదివారం సంత స్థలం మార్పు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**
బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఆదివారం రోజు జరిగే సంత ఎన్వెచ్కి సమీపంలో ఉండటం రోడ్డుపైకి దుకాణాలు రావడం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రమాదాల నివారణకు చెక్ పెట్టాలని సంతను గాంధీనగర్ అమ్మవారి గుడి ఎదురు 30 రోడ్డుకు మార్పు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు కోరడం వారు సానుకూలంగా స్పందించి మార్పును చేస్తున్నట్టుగా ప్రకటించిన నేపథ్యంలో నేడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి అనుకూలమై నటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విద్యుత్తు ఇతర సౌకర్యాలు ఏర్పాటుకు తమ వంతు సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేశారు. వచ్చే ఆదివారం ఆ ప్రాంతంలో సంత నిర్వహణ జరుగుతుందని దుకాణదారులు స్థానికులు సహకారం అందించి ప్రమాదాలు జరగకుండా అందరూ కృషి చేయాలని సొంత ఆదివారం ఆ ప్రాంతంలో జరుగుతుంది కాబట్టి అందరూ గమనించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గంపూడి కృష్ణారెడ్డి, మహమ్మద్ ఖాన్, కనితి కృష్ణ ,ఇంగువ రమేష్ ,పులపల్లి సుధాకర్ రెడ్డి ,లాలయ్య, రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు హైదరాబాద్‌లో విశేష ఆదరణ.

- కలెక్టర్ ఆలోచనతో నాలెడ్జి సిటీలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన..
- ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్.
- భద్రాద్రి కొత్తగూడెం మహిళా సంఘాలకు మార్కెటింగ్‌లో కొత్త మార్గదర్శకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 09,**
జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచన మేరకు, "ఎక్స్ ప్లోర్ భద్రాద్రి కొత్తగూడెం" కార్యక్రమం లో భాగంగా 2025 మార్చి 9న ఆదివారం హైదరాబాద్ మాదాపూర్ లోని నాలెడ్జి సిటీలో ఓ ఆర్గనైజేషన్ నిర్వహించిన "రన్ ఫర్ హర్" అనే కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.
ఈ కార్యక్రమంలో 10 కిలో మీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలో మీటర్ల రన్ నిర్వహించబడింది, ఇందులో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు స్వయంగా తయారుచేసిన కరక్కాయ టీ పౌడర్, తేనే, ఫ్లేవర్ తేనే, విప్పపూలు, విప్పనూనె, మిల్లెట్స్‌తో తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్స్, గిరి ప్రొడక్ట్స్ అయిన సబ్బులు, న్యూట్రిమిక్స్ మరియు డ్రైమిక్స్ వంటి వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లో ప్రదర్శించబడ్డాయి. వాటి ఆకర్షణీయ మైన ప్యాకింగ్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. ఈ ఉత్పత్తులను ఈవెంట్‌లో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, వివిధ రంగాల్లో ఉన్న మహిళలు విశేషంగా కొనుగోలు చేసి ప్రోత్సాహం చూపించారు.
జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచనకు మహిళా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ జ్యోతి (డిపిఎం), వెంకయ్య (ఏపిఎం) తదితరులు పాల్గొని మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించారు.

# ఎస్సీ వర్గీకరణ ద్వారనే ప్రభుత్వ ఫలితాలను చేపట్టాలి

**సి కె న్యూస్ మార్చి 9 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలి
లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం .జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి.
గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి. స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మొదటిరోజున చేపట్టడమైనది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి,
బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల మీద అలాగే ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాల మీద మరో కుట్ర జరుగుతుంది ఎస్సీ వర్గీకరణ అతి త్వరలో పూర్తి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికాకముందే ఈ నెల 10 నుండి గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించబోతున్నట్లు, ఈ నెల 11 న గ్రూప్ 2, 14న గ్రూప్ 3, 17న హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, 19న ఎక్స్టెన్షన్ ఆఫీసర్,ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్



కమిషన్ ప్రకటించినది. అంటే ఎస్సీ వర్గీకరణ జరకముందుకే అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలను మాలలకు కట్టబెట్టాలని కుట్ర ప్రారంభమైనది. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తున్నట్లు మాదిగలను వర్గీకరణ కోరశక్తులను భ్రమల్లో పెడుతూనే మరోపక్క మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగ ప్రజలకు ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాలకు తీరని అన్యాయం చేయబోతుంది ఈ కుట్రాలను తక్షణమే ఎదురుకోవడం మన ముందున్న ప్రథమ కర్తవ్యం . పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయి వర్గీకరణ చట్టం ద్వారానే ఎస్సీ వర్గీకరణ ద్వారా ఉద్యోగ నియామకాలను ఉద్యోగ ఫలితాలను చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ దీక్షలో పాల్గొన్నవారు .పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,
మాచర్ల బాబు మాదిగ వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు, చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బొడ్డు రమణాకర్ బీఆర్ఎస్ మండల నాయకులు.
ఎమ్మార్పీఎస్ మండల నాయకులు
కొట్టె శంకర్,పుట్ట ప్రదీప్, బొడ్డు ప్రణయ్, పుట్ట చైతన్య,కమ్మపాటి స్వామి, ఎలా అభిషేకు,గంగారపు ప్రవీణ్,దేవర సంపత్, కొట్టె సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం పై మహిళలు ఉద్యమించాలి.

- పి ఓ డబ్ల్యు రాష్ట్ర నేత అందే మంగ పిలుపు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**మహిళలంతా సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం పై ఉద్యమించాలని మహిళల పై జరుగుతున్న హింసలను తిప్పి కొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పిలుపునిచ్చారు. పి ఓ డబ్ల్యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం భద్రాచలం లోని గిరిజన అభ్యుదయ భవన్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కప్పల సూర్యకాంతం అధ్యక్షతన జరిగింది. అనంతరం అందే మంగ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుక కాదని అది ఒక సెలవు దినం కాదని దాని వెనక ఒక కన్నీటి చరిత్ర ఉందని ఈనాటి మహిళా లోకం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నాడు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మొత్తం దెబ్బతిని పరిశ్రమలకు పనికి వెళ్లిన వారిని శ్రమ దోపిడి చేసి విశ్రాంతి తీసుకుంటే కూడా వేతనం కట్ చేసి ఇచ్చేవారని ఈ శ్రమ దోబిడి నుండి పుట్టిన పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారన్నారు. మహిళలు ప్రపంచ వ్యాప్తంగా శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఆడవారి ఓటు హక్కు కోసం, పని సమయం కోసం, మహిళా చట్టాల కోసం అనేక ఉద్యమాలు చేశారని వారు గుర్తు చేశారు. ఈనాడు మహిళలు కార్మికులు శ్రామికులు అనుభవిస్తున్న చట్టాలు ఏవైతే ఉన్నాయో ఆనాడు మహిళా పోరాటాల ద్వారా సాధించుకున్నాయని వారన్నారు. నేడు అనేక చట్టాలు వచ్చినప్పటికీ ఇంకా శ్రమ దోపిడీ జరుగుతుందని పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని వారన్నారు శ్రమించే కార్మికులకు వారి శ్రమను గుర్తించకుండా ప్రభుత్వ ఫ్రీ పథకాలతో వారి శ్రమను పక్కదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. మరోపక్క మణిపూర్ ఛత్తీస్గడ్ జార?ండ్ లాంటి రాష్ట్రాలలో మహిళలను అర్ధనగ్నంగా ఊరేగిస్తూ హింసిస్తూ నడిరోడ్డు పై హత్య చేస్తున్నారని వారన్నారు. ఆదివాసి గ్రామాలలో ఆపరేషన్ కగార్ పేరుతో మహిళలని ఊచ కోత కోస్తున్నారని వారన్నారు ఈ నిర్బంధాలపై వారి హక్కులపై ప్రశ్నించే మహిళ నేతలను విద్యావంతులను ఊపా, టాడా, రాజ ద్రోహం, అర్బన్ నక్సలైట్ ల పేరుతో కేసులు నమోదు చేస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని వారు అన్నారు. ఈ క్రమంలోనే




అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర మనకి ఒక స్ఫూర్తి కావాలని ఆస్ఫూర్తితో మన హక్కులను మనం కాపాడుకోవాలని వారన్నారు. పోరాడందే ఏది రాదని పోరాటమే ప్రతిదానికి ఒక మెట్టుగా ఉండాలని వారు అన్నారు. ఈనాడు సింగరేణి మరియు ఇతర పారిశ్రామిక రంగాలు అనేక లాభాల్లో ఉండటానికి కారణం మహిళల శ్రమ ఉందన్న విషయాన్ని ఈ యజమాన్యాలు గుర్తించాలని, ప్రభుత్వాలు తెలుసుకోవాలని వారన్నారు. చట్ట సభలలో కూడా మహిళలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించాలని ఆమె 77 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళను ఒక అంగడి సరుకుగా వ్యాపార సరుకుగా చూస్తున్నారని ఇది తక్షణమే నిలిపివేయాలని ఆమె హెచ్చరించారు. అందుకే నిజమైన మహిళా దినోత్సవం అంటే కష్టానికి తగ్గ ఫలితం వచ్చిన రోజు మాత్రమే అని వచ్చిన లాభాలలో శ్రామికులకు వాటా ఇచ్చిన రోజేనని వారన్నారు ఈనాడు భూమి నుండి దివి వరకు జరిగే ప్రతి పనిలో మహిళల శ్రమ కూడా ఉందని గుర్తించాలని వారు అన్నారు.జరుగుతున్న నిర్బంధాలపై జరుగుతున్న శ్రమ దోపిడి పై మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని మన హక్కుల కోసం నిలబడాలని వారు గుర్తు చేశారు.ఈ మహిళా దినోత్సవం సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, పి ఓ డబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్న%శీ% భూలక్ష్మి, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి జక్కం కొండలరావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకురాలు లత, పి ఓ డబ్ల్యు జిల్లా డివిజన్ మండల నాయకులు ఇర్ప సమ్మక్క, కారం శ్రీదేవి,కోట నాగమణి, రజిని, ఆదిలక్ష్మి, రాజమ్మ,కమల తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**కొత్తగూడెం నియోజకవర్గం , పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు నందు శనివారం రాత్రి ఐ ఎన్ టి యు సి నాయకులు బానోతు కృష్ణ- కమల దంపతుల మనమరాలు (వినోద్- శారద కుమార్తె)అన్న ప్రాసన వేడుకకు హాజరయి చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, ఓబిసి నాయకులు బొబ్బల. వెంకట్ యాదవ్, సాయిచంద్ తదతరులు పాల్గొన్నారు

# సారపాక గ్రామంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి.

జాతీయ మానవ హక్కుల సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**బూర్గంపాడు మండల పరిధిలో సారపాక గ్రామంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు ఒక ప్రకటనలో కోరారు. మండల పరిధిలోని ఎన్నో ప్రాంతాలు పోలీస్ స్టేషన్ కి దూరంగా ఉన్నాయని, ప్రజలు ఎవరైనా పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేసేందుకు వెళ్లాలంటే ఎంతో దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రజలు సాయం కోసం 100 డయల్ చేస్తే వారు ఆ చివర నుంచి ఈ చివరకి వచ్చేసరికి అప్పటికే బాధితులకు జరగాల్సిన అన్యాయం జరిగిపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మండల పరిధిలో అత్యధిక క్రైమ్ రేట్ గల ప్రాంతాలు స్టేషన్ కి దూరంగా, సారపాకకు దగ్గరగా ఉన్నాయని పేర్కొన్నారు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది, పెట్రోలింగ్ వాహనాలు ఉన్నప్పటి కీ వారు రాత్రింబవళ్లు శ్రమించాల్సి వస్తుందని అన్నారు. ఈ మేరకు పెరుగుతున్న జనాభాకు, నమోదవుతున్న కేసులను దృష్టిలో ఉంచుకొని సారపాక ప్రాంతంలో ఒక నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ తగ్గించాలని వారు పేర్కొన్నారు. సారపాకలో పోలీస్ స్టేషన్ ఉంటే నిరంతర గస్తీ ఉండటం సమస్యాత్మక ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిలకు అడ్డుకట్ట వేయవచ్చునని, సారపాక జంక్షన్ వద్ద అనునిత్యం చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం ద్వారా నిషేధిత గంజాయి తరలింపును సైతం కట్టడి చేయవచ్చునని భాషాభావం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్థానిక పరిస్థితుల దృష్ట్యా సారపాకలో ఒక నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ తగ్గించాలని జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, పోడుతూరి ప్రేమ్ సాయి, గుగులోతు బాబు ప్రకటనలు కోరారు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.

## హాజరైన జాతీయ అధ్యక్షులు బి.వి రాజు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 09,**దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మహిళల ఆటపాటలతో ఉత్సాహభరిత వాతావరణం లో కొనసాగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వాలను జాతీయ అధ్యక్షులు బివి రాజు జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆటపాటలతో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ మూర్తులను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం పూజల లక్ష్మి అధ్యక్షతన జరిగిన మహిళా ప్రతినిధుల సభలో జాతీయ అధ్యక్షులు బివి రాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకీ పెరిగిపోతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అదే విధంగా మహిళా సాధికారికత కోసం అనేక రూపాలలో సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రధానంగా ఒంటరి మహిళలకు అండగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నిలిచి వారి సమస్యలపై వీలైనంతవరకు పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడం తో పాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు అయిన పూజల లక్ష్మి సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తివంచన లేఖన కృషి చేస్తుందని ఆమె బాటలో మహిళలందరూ పైనుంచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఉద్దేశంతో దిశ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు అయిన పూజ లక్ష్మికి జ్ఞాపక బివి రాజు అందించారు



# జిల్లా కోర్టులో వెయిటింగ్ హాల్స్ ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09, జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి నందా సూరేపల్లి ఆదివారం నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్స్ ను ప్రారంభించారు. కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి, న్యాయ సేవలకు మరింత వృద్ధి కలిగించేందుకు ఈ హాల్స్ ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. కోర్టు పనులు పూర్తి అయ్యేంతవరకు కాక్షిదారులకు, న్యాయ వాదులకు విశ్రాంతి కోసం వీటిని ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా అభివర్ణించారు.

ఈ సందర్భంగా జస్టిస్ నందా సూరేపల్లి మాట్లాడుతూ, "న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వ న్యాయసేవల సంస్థల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది. న్యాయ సేవలను అందుబాటులోకి తేవడంలో, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు.

అంతే కాకుండా, ఆర్బిట్రేషన్, మీడియేషన్, కన్సిలియేషన్ కేంద్రాల ఏర్పాట్ల వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన వివాదాలను కోర్టు వెలుపల పరిష్కరించేందుకు ఈ విధానాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రజలు వీటిని ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయస్థానాల్లో కేసుల విచారణకు వచ్చే పౌరులు, న్యాయవాదులకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వెయిటింగ్ హాల్స్ నిర్మించారని, న్యాయ సేవల విస్తరణలో ఇదొక ముఖ్యమైన అభివృద్ధి కృషిగా భావించవచ్చని పలువురు న్యాయ మూర్తులు, న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, భద్రాచలం జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, మణుగూరు జూనియర్ సివిల్ జడ్జి కె. సూరి రెడ్డి, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వం లోని న్యాయవాదుల బృందం హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని ఘనంగా సత్కరించారు. న్యాయ సేవల్లో మార్పులు తీసుకురావడం, మౌలిక సదుపాయాల పెంపు, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలను అందించడానికి తీసుకుంటున్న చర్యలను కొనియాడారు.

ఇందులో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, లీగల్ ఎయిడ్ సర్వీసెస్, పేద ప్రజలకు, మహిళలకు, అవసరమైనవారికి ఉచిత న్యాయ సహాయ కార్యక్రమాలపై చర్చించారు. న్యాయ సేవలు అందరికీ సమానంగా అందాలని, ప్రజలు తమ హక్కులను తెలుసుకుని వాటిని సాధించేందుకు న్యాయ పరమైన మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు.

అంతేకాక, జిల్లా న్యాయ శాఖ సిబ్బంది కూడా హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని సన్మానించి, న్యాయ వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులకు మద్దతుగా అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, జిల్లా న్యాయశాఖ సిబ్బంది అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవి కుమార్ ,లగడపాటి సురేష్, మీనా కుమారి,ప్రమీల కృష్ణకుమారి, మల్లికార్జున్ సత్యనారాయణ ఎస్. రామకృష్ణ, సిద్ధార్థ, జిల్లా కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్,కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గిరిజన దర్బార్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ సంత్ సేవలల్ విగ్రహ ప్రతిష్ట లో దుబ్బాక చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మార్చ్ 10 ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం జేత్రం తండ గ్రామ పంచాయతీ రేద్య తండ హనుమంతు తండ నూతన దేవాలయం లో శ్రీశ్రీశ్రీ మెరామ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట్ శ్రీనివాస్,ఓబీసీ సెల్ ఆంజనేయులు,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు,ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్,ట్రెజరర్ బాల్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సోలిపేట ప్రసాద్ రెడ్డి, భాబ్య నాయక్, రతన్ నాయక్,వాసు నాయక్, రాజేందర్ నాయక్, తండ ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రాయల్ గ్రీన్ హెూటల్ ను ప్రారంభించిన ఎస్ఐ యుగేందర్ గౌడ్.

- ఫ్యామిలీ రెస్టారెంట్ లో అన్ని వసతులు కలవు.
- ప్రొప్రైటర్ ఎండి సజ్జు.



యాదాద్రి సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు. మార్చి 09.

మండల పరిధిలోని నాగారం గ్రామం గ్రామ సమీపంలోని చిట్యాల టు భువనగిరి హైవే రోడ్డులో, ప్రొప్రైటర్, ఎండి సజ్జు , ఎండి మజీద్ అలీ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా రాయల్ గ్రీన్ ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్లోను, స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్, ప్రారంభించారు ఈ సందర్భంగా మజీద్అలీ మాట్లాడుతూ
వలిగొండ మండల ప్రజలకు అన్ని వసతులతో అందుబాటులో ఉండే విధంగా మంచి
వాతావరణంలో,రాయల్ గ్రీన్ రెస్టారెంట్ ప్రారంభించామని అన్నారు ఫ్యామిలీ సెక్షన్ కు సపరేట్ గా ఉండే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు, రంజాన్ స్పెషల్ సందర్భంగా మా హెూటల్లో ఈరోజు నుండి హలీమ్ లభిస్తుందని ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మండల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో.గ్రామ పెద్దలు బెలిదే నాగేశ్వర్, పోలు నాగయ్య గౌడ్, వంగాల అశోక్ గౌడ్,కళ్లెం మారయ్య, పలుసం రాజు, పూసుకురి లింగం పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన కేసీఆర్ కిట్టు ఎందుకు ఇప్పుడు ఇవ్వడం లేదు.

**ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,

భద్రాచలం పట్టణం శాంతి నగర్ లో రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు. ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు.. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్య మంత్రి పేరు మర్చిపోతున్నారు. కాంట్రాక్టర్ కమిషన్లు ఇసుక దందాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు. రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా 30% పైగా రైతు రుణమాఫీ కాలేదు. కాంగ్రెస్ వస్తే కష్టాలు కొనితెసుకున్నట్టనేది అర్థమవుతుంది. మళ్లీ పాత రోజులు పల్లెల్లో దర్శనమిస్తున్నాయి ఏరియా బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలబల్సిన పరిస్థితి వచ్చింది. పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఒక్క వాటర్ ట్యాంక్ కూడా రాలేదు ఇప్పుడు హైదరాబాద్ నగరం ఎటు చూసిన వాటర్ ట్యాంకులు దర్శినిస్తున్నాయి. గోదావరి పరివాహ ప్రాంతమంతా ఇసుక వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది.. ఇసుక మాఫియా మీద ఉన్న ప్రేమ ప్రజల మీద కాంగ్రెస్ సర్కార్ ప్రేమ లేదు. 2000 రూపాయల పింఛను 4000 పెంచుతామని చెప్పి పింఛను పెంచే ఆలోచన లేకుండా కాలయపన పనిచేస్తున్న కాంగ్రెస్. రాష్ట్ర సచివాలయం ముందు కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారు అంటే తెలంగాణ రాష్ట్ర పరువు కాంగ్రెస్ ప్రభుత్వం నడి బజార్లో తీసివేస్తుంది. రాష్ట్రంలో పేద గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన కేసీఆర్ కిట్టు ఎందుకు ఇప్పుడు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఉత్తర తెలంగాణ అంతా నీళ్ల లేకుండా ఎండిపోతుంది నీళ్ల కోసం మరో పోరాటం చేసే సమయం ఆసన్నమవుతుంది.

కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రథోత్సవ వేడుకకు బీఆర్ఎస్ సిద్ధం అవుతుంది ఏప్రిల్ 27న లక్షలాది మంది మధ్య వరంగల్ నగరంలో బహిరంగ సభ జరగబోతోంది..

తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీగా బహిరంగ సభ చేయడానికి ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు..

ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రావు, మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, మండల నాయకులు అయినలా రామకృష్ణ,గోసుల వెంకట శ్రీనివాస్, చిట్టిమల్ల అనిల్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచలో స్పైసీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09, పాల్వంచ పట్టణంలో పాపోలు నాగేశ్వరరావు (స్పైసీ నాగేశ్వరరావు) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్పైసీ రెస్టారెంట్ ను ఆదివారం ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిర్వాహకులు సరసమైన ధరలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్పైసీ రెస్టారెంట్ గతంలో మంచి పేరుతొ వుందని, మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలనీ ఆకాంక్షిస్తూ, కొత్వాల స్పైసీ నాగేశ్వరరావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి పంచాక్షరయ్య, పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, నాదెండ్ల రంగయ్య, దొప్పలపూడి సురేష్ బాబు, సునీల్ రెడ్డి, గడ్డం రాంబాబు, రమేష్‌లి, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని విమర్శించే అంత స్థాయి నీది కాదు.

- ఎమ్మెల్సీ తాత మధు నోరు అదుపులో పెట్టుకో.
- భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 09, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పై తాతా మధు చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్. భద్రాచలంలో జరిగిన ఒక ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర దళిత ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను విమర్శిస్తూ సిగ్గుందా లజ్జ ఉందా అంటూ మాట్లాడిన తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలి లేదంటే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిల్లో ఉంచి కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీ టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా. మీ ప్రభుత్వం సర్పంచులకి బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు మర్చిపోయావా. కార్ రేస్ ల దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమిషన్లు తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టింది మీరు కాదా. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేస్తున్న మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నావా. ఎమ్మెల్సీగా భద్రాచలం నియోజకవర్గనికి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఏంటి ఎన్ని నిధులు తెచ్చావు ఎక్కడ అభివృద్ధి చేశావు ముందు అది చెప్పు.

నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే జనాలు చూస్తూ ఊరుకోరు తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ తన మాటల్లో తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా చైర్మన్ గా ఎర్రగోని నవీన్ యాదవ్ నియమాకం



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) మార్చి 9:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు ఎర్రగోని నవీన్ యాదవ్ 08-03-2025 శనివారం రోజున భువనగిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధమని తెలియజేశారు.. విద్యార్థుల కొరకు ఎంతటి దాకా అయినా సిద్ధమని ప్రతి ఒక్క ప్రభుత్వ విద్యాసంస్థ సందర్శించి విద్యార్థుల కష్టాలను తెలుసుకొని ఎమ్మెల్యే మరియు మంత్రులకు తెలియజేసి వాటికి పరిష్కారం తీసుకొస్తానని మాట్లాడారు. తన నియమాకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మరియు రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా అధ్యక్షులు శశాంక్ కి ధన్యవాదాలు తెలిపారు...

## మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**
భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికురాలు చల్ల నరసమ్మ అదే ప్రాంతానికి చెందిన బీర జయ హర్షినిలకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత నరేంద్ర మోడీదే అని మహిళలను ఆర్థిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో లక్పత్ దీదీ పథకాన్ని ప్రారంభించారు. భారత రాష్ట్రపతిగా ఒక ఆదివాసి మహిళను నియమించారని దేశ ఆర్థిక మంత్రిగా నిర్మల సీతారామన్ ని నియమించడం భారతీయ జనతా పార్టీ మహిళలపై ఎంత విశ్వాసంతో ఉన్నది అనేది అర్థమవుతుందనీ అన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బిరా రమేష్. గుంటక వెంకటేశ్వర్లు.భోగ వెంకట్. వాకపల్లి ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డిని చీమల మర్యాద పూర్వక కలయిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**తెలంగాణ రాష్ట రోడ్డు భవనాలు, సినిమాటో గ్రాఫి , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు లికొమటి రెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రాబోయే కాలంలో పార్టీలో,ప్రభుత్వ పదువుల లో సముచిత స్ధానం కల్పించవల్సిందిగా కోరిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు.

## మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 09,**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలోని పెద్ద బజార్ రోడ్డులో డాక్టర్ కొల్లిశెట్టి.నరేష్ సోదరుడు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన %ూ%1 మెడికల్ షాపు ప్రారంభోత్సవానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన మందులు విక్రయపరుస్తూ , సేవా ధృక్పథంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని, వినియోగదారులను చిరు నవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనలన్నారు. మెడికల్ షాపు యజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు.మెడికల్ షాపు యాజమాన్యం శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్లాల్, రమణ,డాక్టర్ రమేష్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత యువ నాయకుడు, సండ్రుగు శ్రీకాంత్



**మార్చ్ 10 (సి కె న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండల్ బి కొండాపూర్ గ్రామంలో పెద్దపోత మైసవ్వ ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట యువ నాయకుడు సండ్రుగు శ్రీకాంత్ వారి కుటుంబాని పరామర్శించి వారికి 50కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోకొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేగరి రమేష్. కత్తుల నర్సిములు. వడియారం ప్రభాకర్. పెద్ద పోత చెంద్రం. పోటెల్ బాలరాజు. సిద్దిరాములు. సహదేవ్. తదితరులు పాల్గొన్నారు

# రుద్రాక్ష బ్రహ్మముకు బిజెపి నాయకుల పరామర్శ.



**తల్లాడ మర్చి 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం ను తల్లాడ బిజెపి పార్టీ అధ్యక్షుడు చల్లా నాగులు తల్లాడ మండల నాయకులు ఆదివారం తన స్వగృహం నందు కలిసి పరామర్శించారు. ఇటీవలే గుండె శాస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రుద్రాక్ష బ్రహ్మం ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు చల్లా నాగులు మాట్లాడుతూ రాజకీయాలతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని, ప్రజా సమస్యలు తీర్చుకుంటూనే ఆరోగ్యం కాపాడుకోవాలని త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో గడుపుతూ ప్రజా సమస్యలపై పనిచేయాలని మండల అధ్యక్షుడు చల్లా నాగులు సూచించారు. పార్టీలకతీతంగా ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తి రుద్రాక్ష బ్రహ్మం, త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రుద్రాక్ష బ్రహ్మ మాట్లాడుతూ పార్టీ ఏదైనా తనను పరామర్శించడానికి అధ్యక్షులు చల్లా నాయకులు మరియు మండల నాయకులు తనను కలిసి పరామర్శించడం సంతోషంగా ఉందని, మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న తర్వాత అధ్యక్షుడిగా మీరు చేస్తున్న సేవలు కార్యక్రమాలు చాలా సంతోషంగా ఉందని ఇలానే పార్టీని మరింత ప్రతిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని చల్లా నాగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్ ,సంగీతం సాయిచంద్,పులి వెంకటేశ్వర్లు,ఉద్దగిరి రామారావు, చౌడ నాగేశ్వరావు,బెల్లంకొండ రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో శ్రీసప్తగిరి హైవే సిటీ కార్యాలయం ప్రారంభం..



తల్లాడకే తలమానికంగా వెంచర్ అభివృద్ధి చెందాలి..
తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..

**తల్లాడ మర్చి 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఖమ్మంజిల్లా తల్లాడ పట్టణానికి ఆనుకొని కొత్తగూడెం రోడ్ లో వెళ్లే ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సప్తగిరి హైవే సిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. సప్తగిరి వెంచర్ హైవే సిటీ డైరెక్టర్ ఇప్ప శ్రీనివాస్ గారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు ( కె.వి) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సప్తగిరి వెంచర్ తల్లాడకే తలమానికంగా ఉందన్నారు. వ్యాపారపరంగా తల్లాడ పట్టణానికి జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో తగినంత గుర్తింపు రాలేదని, ఈ వెంచర్ ద్వారా తల్లాడకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. మండల కేంద్రంగా ఉన్న తల్లాడ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ కూడా అయ్యే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరసమైన ధరలకు అందించి వెంచర్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హాజరైన వారి వివరాల ద్వారా లక్కీ డ్రా తీయించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ లు ఇప్ప శ్రీనివాస్,బానోతు జయరాం, గట్టగిరి రామకృష్ణ, గంగాధర్, మూల భరత్, వెంకటేష్, స్థానిక నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, ధూపాటి భద్రరాజు, పొన్నం కృష్ణయ్య, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, కొల్లూరి వెంకట్, బోనాసి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో కార్యక్రమంలో పాల్గొన్న ద్రోణంరాజు శ్రీవత్సవ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 09 :** ఈరోజు 35వ వార్డులో ఏపీ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టెంకి దుర్గా , గండిబోయిన చిన్న ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవత్సవ పాల్గొన్నారు .ఈ సందర్భంగా శ్రీవత్సవ మాట్లాడుతూ రక్తదానం చేసినటువంటి ఎన్ సి సి మహిళలనను ఉద్దేసించి మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఇలా మహిళలు కూడా రక్తధానం చేసినందుకు గాను అభినందింస్తూ మిగతావారు కూడా మంచి పౌష్టికాహారం తీసుకుని రక్తధానం చేయడానికి ముందుకురావలని కోరారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ను ఘనంగా సత్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 09 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ను అధికారులు నాయకులు ఘనంగా సత్కరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నర్సీపట్నంలో గంజాయ్ స్మగర్లను అరికట్టడంలోనూ. కరుడు గట్టిన దొంగలను అరెస్టు చేయడంలోనూ చాకచక్యంగా వ్యవహరించి ఎన్నో కేసులు పట్టుకున్నారు నీతి నిజాయితీలతో పని చేస్తూ లాండ్ ఆర్డర్న నూ కంట్రోల్ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా అందరి మన్నలను పొందినందుకు మహిళా దినోత్సవం సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రులు కలెక్టర్ . విజయ్ కృష్ణన్. జిల్లా ఎస్పీ తదితరులు ఘనంగా సత్కరించారు.

# రంజాన్ మాసంలో మంచి మనసున్న మంచినీటి దాత-"ఏ.ఎస్.ఐ అక్బర్ బాషా"




**ములుగు జిల్లా వెంకటాపురం మండలం సి కె న్యూస్ ప్రతినిధి ముల్తాని,**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ శాఖ సహకారంతో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. వెంకటాపురం పరిసర ప్రాంతాల ప్రజలు తమ తమ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. చెప్పుకోవడానికి మాత్రమే మనిషికి పంచభూతాలు అండగా అందుబాటులో ఉంటాయి. అని దప్పిక తీర్చుకోవడానికి మాత్రం కాసులు కావాల్సిందే" ప్రస్తుతం వేసవికాలం అయినందున ప్రయాణికుల దప్పిక విషయంలో మానవత్వాన్ని చాటుకున్న మనిషి నౌకరి చేస్తున్న ఊరు తనది కాదు, దప్పికతో దుకాణం వైపు ఎదురుచూస్తే" కాసు ఇస్తే కానీ కనికరం చూపని మనుషుల మధ్య బతుకుతున్న మధ్యతరగతి మనుషుల అవసరాలను ఎరిగినవాడే" వెంకటాపురం మండలంలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్.ఐ అక్బర్ భాష పోలీస్ శాఖలలో తనకు ప్రత్యేక హెూదా ఉంది. అతి తక్కువ సమయంలో ప్రజల మన్నతి పొందిన వాడు.. సాటి మనసుతో గ్రంధాల అనుసారంగా నడిచే వాడే అక్బర్ బాషా ఏ.ఎస్.ఐ చేయూత స్వచ్ఛంద సేవ స్థాపకులతో మమేకమై చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వెంకటాపురం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ బండారి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై తిరుపతిరావు, మండల కేంద్రంలోని ప్రముఖ నాయకులు పాల్గొన్నారు...

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు..



**తల్లాడ మర్చి 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ కుమారుడు బలరాంకు కృష్ణాజిల్లా తిరువూరు మండలం వామకుంట్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీతో నిశ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, వైరా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## కేతావత్ శంకర్ నాయక్ ను ఎమ్మెల్సీగా ప్రకటించినందుకు కార్యకర్తల హర్షం



**సికే న్యూస్ వేములపల్లి మార్చి 9:**
ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థిగ నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ని ప్రకటించడం పట్ల వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చుడం జరిగింది ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ మర్చి 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**
తల్లాడ మండలం తెలగవరం గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ రాజా-రోజా ల ముద్దుల కూతురు. చి" ప్రణవి అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని. ఆశీర్వదించిన తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. నరసింహారావు.శ్రీనివాసరావు. రాముడు. ఆర్ఎంపి వెంకటేశ్వరరావు. నాగు. నరసింహారావు. కాళోజీ. తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్. తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

## హెూంగార్డు కమ్యూనిటీ హాల్ కొరకు తన వంతు సహాయం అందించిన మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్



**సి కె న్యూస్ ప్రతినిధి:** మహబూబాద్ జిల్లా హెూంగార్డుల అసోషియేషన్ అధ్యక్షులు జన్ను జంపయ్య అధ్యక్షతన హెూంగార్డుల కమ్యూనిటీ హాల్ కొరకు గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ దగ్గరికి వెళ్ళగా తక్షణమే తన వంతు సహకారం అందిస్తానని 10,000వేల రూపాయలు అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో హెూంగార్డులు జిల్లా అధ్యక్షులు జన్ను జంపయ్య కమిటీ సభ్యులు శ్రీకాంత్ మచ్చ ప్రశాంత్ ఎల్లయ్య తిరుపతి మధు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు...



**ఎల్బీనగర్, మార్చి 09, సి కె న్యూస్ ప్రతినిధి:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు పరిధిలోని లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుపరిశీలితమైన విద్య విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌కు బలమైన పునాది వేస్తుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి,వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి లయోలా మోడల్ స్కూల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

స్కూల్ కరస్పాండెట్ కొత్త రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... లయోలా హైస్కూల్ గత 35 సంవత్సరాల నుండి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మా స్కూల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు డాక్టర్లు, టీచర్లు, పోలీస్ ఆఫీసర్లు కావడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు.నాస్కూల్ కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్, చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, తారుమతిపేట్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ ప్రహర్ష గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ వార్షిక ప్రగతిని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతే కాకుండా, విద్యార్థులకు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సాదు శ్రీనివాస్, జోర్క జగన్ ముదిరాజ్, నక్క రాజేష్ గౌడ్ పూర్వ విద్యార్థులు, స్థానిక కౌన్సిలర్లు నాయకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**యస్ టి లంబాడీ వర్గానికి ఎమ్మెల్సీ టిక్కెట్ కేటాయించిన ఏ ఐ సి సి,టి పి సి సి ప్రత్యేక ధన్యవాదాలు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్**



**సి కె న్యూస్ ప్రతినిధి:**యస్ సి, యస్ టి, బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేయడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు అంతేకాకుండా ఎవరికి సాధ్యం కాని బి సి కులగణన చేసి 42% రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డి కె సాధ్యం అయిందన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ సామాజిక న్యాయం పాటించి యస్ సి, యస్ టి, మహిళ కు కేటాయించిందని గత ప్రభుత్వం మహిళ లకు సామాజిక కులాలకు ప్రాధన్యత ఇవ్వకుండ కుటుంభంలోనే పదవులు పంచుకున్నారని మండిపడ్డారు మహిళా శక్తి కావొచ్చు ఆరు గ్యారంటీ లు కావొచ్చు ఖచ్చితంగా అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు

## సికింద్రాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ బస్తి బాట కార్యక్రమం

- అడ్డగుట్ట డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ "బస్తి బాట ".
- ఈ సందర్భంగా పలు కాలనీల లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆదం సంతోష్ కుమార్

**హైదరాబాద్ సికింద్రాబాద్ సిటీ బ్యూరో సి కె న్యూస్ ప్రతినిధి:** సికింద్రాబాద్ నియోజక వర్గం, అడ్డగుట్ట డివిజన్ పరిధిలో గల కట్టెల మండి, ఇందిరా నగర్ "డి " కాలనీ, ఇందిరా నగర్ "సి" కాలనీ, శేష పహాడ్, ఏరియ ల లో "బస్తీ బాట " కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో డ్రైనేజ్ సమస్యలు, మంచినీటి సమస్యలు, బోర్ సమస్యలు, ఎలక్ట్రిసిటీ సమస్యలు, రోడ్ల సమస్యలు బస్తీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే గాని, కార్పొరేటర్ గాని తమ సమస్యలు పట్టించుకోలేదని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఈ యొక్క సమస్యలు అధికారులు మరియు ప్రభుత్వం దృష్టికు తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదం భరత్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, తార్నాక డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ గౌడ్, బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, సీనియర్ నాయకులు ఈసన్న, మైనార్టీ సీనియర్ నాయకుడు షకీల్ ఖాన్, కేకేసి చైర్మన్ గంట రాజు సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి శివకుమార్, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమెర్, అబ్దుల్ నిసార్, ఎస్ శ్రీను, రవి, ఎ సంతోష్ యాదవ్, ఆంటోని, వెంకట్,రాజారాం, యాదుల్ల, అడ్డగుట్ట కమిటీ మెంబర్స్ మంద ప్రభాకర్, హరి, రమేష్, టిప్పు, వి. పోచయ్య, నదీమ్, రేవంత్, ఫహాద్, పహాన్, జబ్బర్, నభి, అడ్డగుట్ట కాంగ్రెస్ మహిళా నాయకులు లక్ష్మీ యాదవ్, చంద్రకళ, వరలక్ష్మి, దొమ్మాటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో భక్త రామదాసు ఆధ్యాత్మిక జాతీయ స్ఫూర్తి సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ మద్దాలి...



- డాక్టర్ మద్దాలికి విశ్వశాంతి సేవా వారధి జాతీయ పురస్కారం.....
- ఆధ్యాత్మిక సాంస్కృతిక భక్తి సేవలో ఒకే వేదికపై రెండు పురస్కారాలు అందుకున్న డాక్టర్ మద్దాలి..

**సి కె న్యూస్ ప్రతినిధి: ఒంగోలు మార్చి 9:**కళ కోసం బతుకుతూ కలలను ఆదరించాలని ఉద్దేశంతో సాహిత్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన చీమకుర్తి కు చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావు భక్త రామదాసు ఆధ్యాత్మిక జాతీయ స్ఫూర్తి సేవా పురస్కారం అందుకున్నారు. భద్రాచలంలో అహెూబిలం మఠం ప్రాంగణంలో జరిగిన ఎల్ సి ఈ ఎస్ ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పురస్కార వేడుకల్లో విశ్వశాంతి సేవా వారధి జాతీయ పురస్కారంను కూడా అందుకని ఒకే వేదికపై రెండు పురస్కారాలు అందుకున్న ఘనత ఆయనకే దక్కింది సాహిత్య సాంస్కృతిక రంగాలతో పాటు ఆధ్యాత్మిక భక్తి భావంతో కూడిన కార్యక్రమాల రూపకల్పనలో డాక్టర్ మద్దాలికి ఈ పురస్కారం లను అందజేశారు. ముఖ్యఅతిథిగా లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు,మరియు ప్రత్యేక అతిథి డాక్టర్ కె. కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టర్ మద్దాలి మాధవరావును ఘనంగా సత్కరించి, పూలమాలలతో అలంకరించి మెమెంటో మరియు సర్టిఫికేట్ వారి చేతుల మీదుగా అందజేశారు. ఎల్ సి ఎస్ ఫౌండేషన్ సెక్రెటరీ బుచ్చే స్వర రావు ఆలయ సిబ్బంది మరియు శ్రీమతి శ్రీలక్ష్మి అలాగే శ్రీమతి శ్రావణి సునీల్ కుమారి జయ మాధురి, జర్నలిస్ట్ షేక్ నాజీర్ అహ్మద్ తదితరులు హాజరై డాక్టర్ మద్దాలి మాధవరావును ఘనంగా సత్కరించారు. సీతారామచంద్ర స్వామీ ఆశీస్సులతో భక్త రామదాసు ఆధ్యాత్మిక జాతీయ స్ఫూర్తి సేవా పురస్కారం తో పాటు విశ్వశాంతి సేవా వారధి జాతీయ పురస్కారం డాక్టర్ మద్దాలి మాధవరావుకు అందజేయటం గర్వకారణం అని పలువురు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ తరపున పురస్కారం అందుకున్న ఘనత డాక్టర్ మద్దాలి మాధవరావుకి దక్కింది. శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సేవ సంస్థ ను ఏర్పాటు చేసి సాహిత్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందటమే కాక చిన్నారుల అభివృద్ధి కోసం తెలుగు భాషాభివృద్ధి కోసం డాక్టర్ మద్దాలి మాధవరావు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. తెలుగు భాష పట్ల చిన్నచూపు ఉన్న నేటి తరానికి డాక్టర్ మద్దాలి మాధవరావు ఒక దిక్సూచిలా ఉన్నారని అన్నారు. భద్రాచలంలోని శ్రీ సీతారాముల దైవ సన్నిధిలో పురస్కారం రావడం పట్ల నాకు చాలా సంతోషకరంగా ఉందని, శ్రీ అభయ కళ రాధనా సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ ఆధ్వర్యంలో 108 మంది కవులకు పురస్కారాలు అందజేసి భరతనాట్య విభాగంలో చిన్నపిల్లలకు సుమారు 200 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేశామని తెలియజేశారు. చీమకుర్తిలోనీ పోలీస్ స్టేషన్ సెంటర్లో ఘంటసాల విగ్రహం పక్కనే గానగంధర్వుడు శ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. త్వరలో 201 మందికి కవులకు కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని ఈ సభ ముఖంగా తెలియజేశారు. అలానే ప్రతి ఒక్కరూ సమాజ సేవ వైపు దృష్టి పెట్టాలని అప్పుడే మంచి సమాజం తయారవుతుందని డాక్టర్ మద్దాలి మాధవరావు అన్నారు. ఎల్ సి ఈ ఎస్ ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా భద్రాచలంలో జరిగిన జాతీయ పురస్కార వేడుకల్లో అరుదైన కీర్తినీ డాక్టర్ మద్దాలి మాధవరావు సొంతం చేసుకున్నారు. సామాజిక సేవ తో పాటు ఆధ్యాత్మిక భక్తి భావాన్ని ప్రజలకు తెలియజేస్తూ సమాజంలో ఉన్నతమైన ఆలోచనలను నేటి యువతరానికి అందించేందుకు డాక్టర్ మద్దాలి మాధవరావు కృషి చేస్తున్నారని ఎల్సిఈఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుచ్చేస్వరావు తెలిపారు. రెండు పురస్కారాలు తనకు అందజేయటం గర్వంగా ఉందని రాబోవు రోజుల్లో తెలుగు భాష కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాష ను గౌరవించాలని అన్నారు. తెలుగు భాష అమ్మ లాంటిదని అటువంటి భాషను మనమందరం ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం డాక్టర్ మద్దాలి మాధవరావును పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి మెమొంటో సర్టిఫికెట్ లను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు వారి మిత్రబృందం పలు స్వచ్ఛంద సంస్థలు సాహిత్య సంస్థలు కళాకారులు మరియు వ్యాపారవేత్తలు మరియు విద్యా సంస్థల సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బాలుడు మృతి,కుటుంబ సభ్యుల ఆరోపణ..

**సి కె న్యూస్ ప్రతినిధి: ఎమ్మిగనూరు టౌన్, మార్చి 09,**ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కళ్ళు తెరవక ముందే పురిటిలోనే మృతి చెందిన సంఘటన ఎమ్మిగనూరులో చోటుచేసుకుంది. ఆదివారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట గ్రామానికి చెందిన సువార్తమ్మ పురిటి నొప్పులతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడి వైద్యులు, నర్సులు సువార్తమ్మ ను వైద్య పరీక్షలు నిర్వహించి బాగుందని చెప్పారు. 11 గంటల సమయంలో ప్రసవం అయింది. ప్రసవ సమయంలో ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రసవ సమయంలో బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాలుడు మృతి చెందడాన్ని ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ గార్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం జరిగిందని, చిన్నారి తండ్రి నరసింహా,బంధువు అడ్వకేట్ తిమ్మప్ప, యువజన సంఘ నాయకులు సురేష్ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే



బాలుడు మృతి చెందాడని ఆరోపించారు. సామాన్యులకు అందుబాటులో వైద్యం లేనట్టు చేస్తున్నారని, వైద్యం కోసం వచ్చిన వారికి నరకం చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేసి బాధితులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# సౌత్ లో డీలిమిటేషన్ రగడ

తమిళనాడు రాజకీయం రగిలిపోతోంది. నివురుగప్పిన నిప్పులా ఆ సెగ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది తమిళనాడులో. కాని, ఆ నిప్పును మరోసారి రగల్చడంలో సక్సెస్ అయ్యారు సీఎం స్టాలిన్. హిందీ భాషకు నియోజకవర్గాల పునర్విభజన అనే అంశాన్ని ముడిపెట్టి ఓ ఉద్యమంగా మారుస్తున్నారు. సీఎం స్టాలిన్.. ఓ పక్కా వ్యూహంతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడ ఇది. తమిళనాడులో ఎంపీ సీట్లు తగ్గిపోతున్నాయ్, అదే జరిగితే తమిళ అస్తిత్వానికే దెబ్బ అని అరవ సెంటిమెంట్‌ను గట్టిగానే జనాల్లోకి తీసుకెళ్తున్నారు... సీఎం స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపునివ్వగానే ప్రధాన ప్రతిపక్షం అయిన అన్నా డీఎంకే కూడా కదిలి వచ్చింది. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ఎంతటి రాజకీయ వైరం ఉంటుందో దశాబ్దాలుగా చూస్తునే ఉన్నాం. అలాంటిది.. ఒకే వేదిక మీదకు వచ్చాయ్ ఆ పార్టీలు. పైగా.. కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కూడా.. తన పార్టీ ప్రతినిధిని ఆ సమావేశానికి పంపించారు. పార్టీ పెట్టినప్పటి నుంచి సీఎం స్టాలిన్ లక్ష్యంగా, డీఎంకేను ఓడించడమే టార్గెట్‌గా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు హీరో విజయ్. స్టాలిన్‌ను విమర్శించడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదలుకోవడం లేదు. అలాంటిది.. ముఖ్యమంత్రి ఆహ్వానం పంపడం ఆలస్యం.. టీవీకే పార్టీ కూడా ఆ సమావేశానికి హాజరైంది. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాధించింది మామూలు సక్సెస్ కాదు. ఎవరూ ఊహించని విజయం. నిజానికి, ఈ విజయాన్ని స్టాలిన్ ఖాతాలో వేయడానికి కూడా లేదు. ఎందుకంటే.. తమిళ సెంటిమెంట్‌కు ఉన్న బలం అలాంటిది. ఏదైనా ఒక అంశం ఉద్యమ రూపం దాల్చితే.. దానికి మద్దతిస్తూ అన్ని పార్టీలూ కలిసి వస్తాయి. ఆమధ్య జల్లికట్టును నిషేధించాలన్నప్పుడు కూడా.. పార్టీలన్నీ తమ వైరాన్ని పక్కనపెట్టి మరీ కలిసి నడిచాయి. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా సరే.. పార్లమెంట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చుకునే దాకా పోరాటాలు చేశాయి అక్కడి పార్టీలు. అది కూడా.. అందరూ కలిసికట్టుగా పోరాడారు. హిందీ భాష విషయంలో తమిళులంతా ఏకతాటిపైకి వచ్చారు. ముగ్గులతో హిందీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిందీలో రాసి ఉన్న బోర్డులను తీసేస్తున్నారు. తమిళంపై బీజేపీకి ప్రేమ ఉంటే.. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసుల నుంచి హిందీని తొలగించాలని ఛాలెంజ్ చేశారు. సో, తమిళులకు, తమిళ భాషకు, తమిళ సంస్కృతికి, తమిళనాడుకు అన్యాయం జరుగుతోందని ఏమాత్రం అనిపించినా సరే.. పెద్ద ఉద్యమాలకు సిద్ధమైపోతారు. ఇప్పుడు కూడా అలాంటి ఉద్యమమే ఊపిరిపోసుకుంటోందా అని అనిపిస్తోంది తమిళ రాజకీయాలు చూస్తే. వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం ముగిసిన వెంటనే.. మీడియాతో మాట్లాడారు సీఎం స్టాలిన్. ఆ ప్రెస్‌మీట్‌లో నియోజకవర్గాల పునర్విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క తమిళనాడులో మాత్రమే ఎక్కువ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 39 ఎంపీ స్థానాలు 31కి తగ్గొచ్చనేది సీఎం స్టాలిన్ చెబుతున్న లెక్క. అందుకే, నాగపట్నంలో డీఎంకే నేత ఇంట పెళ్లికి వెళ్లిన స్టాలిన్.. ఆలస్యం చేయకుండా పిల్లల్ని కనండి, వాళ్లకు తమిళ పేర్లు పెట్టండి అని ఆశీర్వదించి వచ్చారు. తమిళనాడులో వందకు పైగా రాజకీయ పార్టీలు ఉంటే.. అందులో యాక్టివ్‌గా ఉన్నవి 64 పార్టీలు. అందులో 56 పార్టీలు హాజరయ్యాయి. 64కి 56 పార్టీలు హాజరయ్యాయంటే.. వాళ్ల మధ్య ఏ స్థాయిలో ఐక్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మక్కల్ నీరుమయం అధ్యక్షుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు. పునర్విభజనలో 8 నియోజకవర్గాలకు కోతపెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం స్టాలిన్ మాట్లాడారు. ఇక.. హీరో విజయ్ అయితే పెద్ద స్టేట్‌మెంటే రిలీజ్ చేశారు. రాబోయే జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరిగినా.. ఏమాత్రం సహించేది లేదని క్లియర్ అల్టిమేటం ఇచ్చారు. కేంద్రం మాటకు కట్టుబడి.. 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఒకవేళ కాదూకూడదని కొత్త జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం.. అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అఖిలపక్ష సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు చేశారు. ఒకటి.. 1971 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలి. అలా జరిపే డీలిమిటేషన్ 30 ఏళ్ల పాటు అమల్లో ఉండాలి. రెండు.. తమిళనాడు ఎంపీలు, అఖిలపక్షంలోని పార్టీల ప్రతినిధులతో ఓ కమిటీ వేయాలి. మూడు.. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, ఆ పార్టీలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాలి. నాలుగు.. నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. ఐదు.. పునర్విభజన జరగడం లేదని ప్రధాని మోదీ నుంచే ప్రకటన వచ్చేలా పోరాడాలి. ఇవీ.. అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానాలు.. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి, పార్టీల అధినేతలు, ముఖ్యనేతలతో చర్చిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని అందరితో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారు. ఇక తెలంగాణలో.. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంపై పోరాడుతోంది. కానీ, ఈ విషయంలో స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం నిర్ణయాన్ని బట్టే నడుచుకుంటారు. కర్నాటక కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. అక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీ జేడీఎస్ కూడా ఎన్డీయే పక్షమే. సో, కర్నాటక నుంచి ఎలాంటి సపోర్ట్ వస్తుందో ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే.. కేరళ. నియోజకవర్గాల పునర్విభజనతో కేరళలో ఒక్క సీటు కూడా పెరగదు అనే విశ్లేషణలు ఉన్నాయి. అంతమాత్రాన.. సీఎం స్టాలిన్ నాయకత్వంలో అక్కడి పార్టీలు నడుస్తాయా అనేది చూడాలి. ఇప్పటికే, ఎన్డీయేకి వ్యతిరేకంగా ఇండీ కూటమి ఉంది. ఇప్పుడు.. దక్షిణాదిన అలాంటి కూటమిని అంగీకరిస్తారా అనేది పెద్ద ప్రశ్న. కేంద్రమంత్రి అమిత్‌షా ఓ భరోసా కూడా ఇచ్చారు. సీఎం స్టాలిన్ చెబుతున్నట్టు తమిళనాడులో ఒక్క ఎంపీ సీటు కూడా తగ్గబోదని హామీ ఇచ్చారు. అయినా సరే.. సీట్లు తగ్గుతున్నాయంటూ అఖిలపక్షం పెట్టారు సీఎం లెక్కన యూపీ అండ్ బిహార్ రాష్ట్రాల్లోనే 222 సీట్లు ఉంటే.. దక్షిణాదిలో ఉండే అన్ని ఐదు రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లే ఉంటాయనేది ఓ లెక్క. రేపొద్దున సరిగ్గా ఇదే జరగబోతోందంటున్నారు సీఎం స్టాలిన్. ఈ ప్రాతిపదకనే తమిళనాడులో 8 ఎంపీ సీట్లు తగ్గుతాయంటున్నారు. అయితే.. డీలిమిటేషన్‌కు మరో ప్రతిపాదన కూడా ఉంది. మొత్తం లోక్‌సభ సీట్లను 888కి పెంచుతారనేది బయట వినిపిస్తున్న టాక్. దాని ప్రకారం.. తాజాగా లెక్కించే జనాభాను 888తో భాగించి, అలా వచ్చిన సంఖ్యను ఒక లోక్‌సభ స్థానానికి కావాల్సిన సగటు జనాభాగా లెక్కిస్తారు. ఆ సంఖ్యతో ఒక రాష్ట్ర మొత్తం జనాభాను భాగించి లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ధారిస్తారు. సో, ఈ ప్రాతిపదికన ఎంపీ సీట్లు పెరగొచ్చు, లేదా తగ్గొచ్చు. బీజేపీ వాదన కూడా ఇదే. తాజా జనాభా లెక్కల ప్రకారం.. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు. బీజేపీ వర్షన్ ప్రకారం.. సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కాని, ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే.. ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలాచాలా తక్కువ. ఓవరాల్‌గా.. డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే.. ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కారణం.. చాలా సింపుల్. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలకు ఒక అంశం కావాలి. అందుకే, హిందీని, డీలిమిటేషన్‌ను ఎన్నికల అస్త్రంగా తీసుకుందని మిగిలిన రాష్ట్రాలు, పార్టీలు భావించి ఉండొచ్చు. బహుశా.. తమ పార్టీని ఓడించడానికి మిగిలిన పార్టీలకు బీజేపీ బ్యాక్‌ఎండ్ సపోర్ట్ చేస్తోందనే అంచనాలో ఉందేమో.. హిందీ, డీలిమిటేషన్ ఇష్యూలపై చాలా సీరియస్‌గా వెళ్తోంది డీఎంకే. అటు.. తమిళనాట ఎన్నికలు బీజేపీకి కూడా ముఖ్యమే కాబట్టి.. సెంటిమెంట్‌కు భంగం కలగకుండా ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

# చీట్‌మీల్స్ బ్యాలెన్స్ చేసేందుకు..!



రోజూ ఒకేరకం ఫుడ్ తినడం చాలామందికి ఇష్టముండదు. డైట్ పాటిస్తున్న వాళ్లు కూడా అప్పుడప్పుడు రొటీన్ ఫుడ్ బదులు నచ్చిన తిండి తింటారు. ఒకటి రెండుసార్లు చీట్ మీల్స్ ఓకే. అయితే చీట్ మీల్స్ కి అలవాటు పడితే డైట్ ప్లాన్ కంటిన్యూ చేయడం కష్టంగా అనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండేందుకు న్యూట్రిషనిస్ట్ త్రిషా అగర్వాల్ చెబుతున్న టిప్స్ కొన్ని....

చీట్ మీల్స్ చేసిన తర్వాత తొందరగా ఆకలి వేయదు. అప్పుడు దాదాపు 16 గంటలు ఫాస్టింగ్ ఉండాలి. దాంతోమళ్లీ డైట్ ప్లాన్ ని కంటిన్యూ చేసేయొచ్చు.

చీట్ మీల్స్ తింటే ఇన్సులిన్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే మరుసటి రోజు కూరగాయలు, ప్రొటీన్ ఎక్కువ ఉండేవి తినాలి. ఇలాచేస్తే ఇన్సులిన్ లెవల్స్ తగ్గుతాయి.

క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఫుడ్ చీట్ మీల్స్ ని బ్యాలెన్స్ చేస్తుంది. ఫైబర్ ఉన్న ఫుడ్ పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ ఇస్తుంది.

చీట్ మీల్స్ లో ఎక్కువగా స్వీట్లు, ఫాస్ట్ ఫుడ్ చిప్స్ వంటివి ఉంటాయి. వీటిల్లో సోడియం, షుగర్ ఎక్కువ. ఈ రెండూ ఆరోగ్యాన్ని దెబ్బతీసేవే. వీటిని బయటికి పంపించడానికి రెండు లేదా రెండున్నర లీటర్ల నీళ్లు తాగాలి.

డైట్ ప్లాన్ లోని ఫుడ్ కంటే చీట్ మీల్స్ తిన్నప్పుడు ఎక్కువ క్యాలరీలు అందుతాయి.

ఈ అదనపు క్యాలరీలను కరిగించేందుకు వాకింగ్, రన్నింగ్ వంటి ఎక్సర్ సైజ్ లు చేయాలి.

# నట్స్ ను వేయించుకుని తినాలా? లేక నానబెట్టుకుని తీసుకోవాలా..?

## నట్స్ ముడి రూపంలో తీసుకుంటే పోషకాల నష్టం ఉండదు

## కానీ ముడి నట్స్ లో హానికారక బ్యాక్టీరియా

## శుభ్రంగా కడుక్కుని తీసుకోవచ్చు

## ఓవెన్ లేదా ఫ్రయర్ లో వేయించుకుని తినొచ్చు

పోషకాలకు చిరునామా నట్స్. బాదం, వాల్ నట్, జీడిపప్పు, వేరు శనగ ఇవన్నీ కూడా మంచి ప్రొటీన్ తో కూడినవి. ఆరోగ్యకరమైన కొవ్వులు వీటిల్లో ఉంటాయి. పైగా కార్బోహైడ్రేట్లు తక్కువ. ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని మోస్తరుగా తినడం వల్ల బ్లడ్ షుగర్ పై ఎలాంటి ప్రభావం పడదు. నట్స్ లో మెగ్నీషియం, సిలీనియం, ఫాస్ఫరస్, విటమన్ ఈ ఉంటాయి. ముఖ్యంగా నట్స్ లో పాలీ అన్ శాచురేటెడ్, మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. మార్కెట్లో రా నట్స్ తోపాటు, రోస్టెడ్ (వేయించిన) నట్స్ ను కూడా విక్రయిస్తున్నారు. వైద్యులు నానబెట్టి తినాలని సూచిస్తుంటారు. మరి ఎలా తీసుకోవాలి? అన్న సందేహం రావచ్చు.

నట్స్ ను వేయించడం వల్ల వాటి ఫ్లావర్ లో మార్పు వస్తుంది. మంచి వాసన, రుచి తోడవుతుంది. వాటిల్లో తేమ తగ్గిపోయి కరకరలాడతాయి. ముడి నట్స్ తో పోలిస్తే కొంచెం తేలిగ్గా జీర్ణమవుతాయి. అయితే, బరువు తగ్గాలని కోరుకునే వారు నట్స్ ను వేయించుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నట్స్ ను వేయించేందుకు కొంత నెయ్యి, నూనె వాడాల్సి వస్తుంది. అది బరువు పెరిగేందుకు కారణమవుతుంది. కనుక బరువు తగ్గాలని అనుకునే వారు నట్స్ ను నానబెట్టి తీసుకోవడం మంచిది. లేదంటే మైక్రోవేవ్ ఓవెన్ లో రోస్ట్ చేసుకుని తీసుకోవచ్చు.

ముడి నట్స్, వేయించిన నట్స్ లో పోషకాల పరంగా పెద్ద మార్పు ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు వేడి కారణంగా కొంత



తగ్గుతాయి. ముడి నట్స్ తో పోలిస్తే వేయించిన వాటి షెల్ఫ్ లైఫ్ (నిల్వ ఉండే కాలం) తగ్గుతుంది. రా నట్స్ లో హానికారక సాల్మోనెల్లా, ఈ కొలీ బ్యాక్టీరియాలు ఉంటుంటాయి. ఎందుకంటే సాగు సమయంలో భూమిపై పడుతుంటాయి. దాంతో మట్టిలోని బ్యాక్టీరియాతో కలుషితం అవుతుంటాయి. అలాగే కలుషిత నీటిలో పెరిగిన వాటిల్లోనూ బ్యాక్టీరియా ఉండొచ్చు. ఆల్మండ్స్, వాల్ నట్, పిస్తాలో సాల్మోనెల్లా ఎక్కువగా కనిపిస్తుంది.

నట్స్ ను బాగా వాష్ చేసి, మైక్రోవేవ్ ఓవెన్ లో లేదంటే సన్నని మంటపై ఆయిల్ లేకుండా రోస్ట్ చేసుకుని తినొచ్చు. లేదా ఫ్రయర్ లోనూ వేయించుకోవచ్చు. నట్స్ కు ఉప్పును యాడ్ చేసుకుని తినడం మంచిది కాదు. నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. దీనివల్ల జీర్ణపరమైన సమస్యలు ఎదురుకావు. ముడి నట్స్ నే తీసుకునేట్టు అయితే, వాటిపై బ్యాక్టీరియా పోయేందుకు శుభ్రంగా కడుక్కోవాలి.

# దోశ, ఇడ్లీ పిండిలో వంట సోడా వేస్తున్నారా..?

## వంట సోడా ఆరోగ్యానికి మంచిదేమీ కాదు

## మోతాదు మించి, దీర్ఘకాలం పాటు వినియోగిస్తే ఎన్నో అనర్థాలు

## దీనికి బదులు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించడమే మేలు


బేకింగ్ సోడా, వంట సోడాను పదార్థాలను పులియబెట్టేందుకు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కేక్ లు, మఫిన్లు, బ్రెడ్లు, కుకీలు అనే కాదు, దోశ, ఇడ్లీ పిండిని వేగంగా పులిసేలా చేసేందుకు బేకింగ్ సోడా వేస్తుంటారు. నిజమే సోడా అనేది వేగంగా పులిసేలా చేస్తుంది. అన్ని హొటళ్లలోనూ దీన్నే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మరి ఈ బేకింగ్, వంట సోడా ఆరోగ్యానికి మంచివేనా..? అధిక మోతాదులో దీర్ఘకాలం పాటు వీటిని వినియోగించడం వల్ల అనర్థాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నష్టాలు..**

బేకింగ్ సోడాను అధికంగా ఉపయోగిస్తే బీపీ పెరుగుతుంది. ఎందుకంటే ఇందులో, వంట సోడాలోనూ ఉండేది సోడియం బైకార్బోనేట్. ఇది బీపీని పెంచే రసాయనం.

బేకింగ్ సోడాతో రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, అలెర్జిక్ రియాక్షన్ల రిస్క్ ఉంటుంది.

రోజువారీగా ఉపయోగిస్తే మూత్ర పిండాల వైఫల్యం ఎదుర్కోవాల్సి రావచ్చు.



సోడాలో ఎలాంటి పోషకాలు ఉండవు. ఇందులో ఉండే ఫాస్ఫారిక్ యాసిడ్ మన పొట్టలోని యాసిడ్ తో కలుస్తుంది. దీనివల్ల జీర్ణ సామర్థ్యం తగ్గుతుంది. పోషకాలను గ్రహించే సామర్థ్యం దెబ్బతింటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అవ్వకపోతే అది బలహీనతకు దారితీస్తుంది.

బేకింగ్ సోడాతో పాంక్రియాస్ ఇన్సులిన్ ను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. దీంతో 15-20 నిమిషాల్లోనే రక్తంలో షుగర్ స్థాయి పెరిగిపోతుంది. దాన్ని ఇన్సులిన్ ఫ్యాట్ గా మారుస్తుంది.

సోడాలోని ఫాస్ఫారిక్ యాసిడ్ ఎముకలకు నష్టం చేస్తుంది. ఎందుకంటే సోడా వినియోగం వల్ల మన శరీరం క్యాల్షియంను గ్రహించే శక్తి బలహీనపడుతుంది. దీంతో ఆస్టియోపోరోసిస్ రిస్క్ ఏర్పడుతుంది.

**ప్రత్యామ్నాయాలు**

సోడా ఉప్పు వేసి పులియబెట్టడం అనేది మంచి విధానం కానే కాదు. దీనికి బదులు పిండి రుబ్బుకుని సహజంగా ఒక రాత్రంతా పులిసేలా చేసుకోవడం మంచి విధానం.

సాధారణ ఉప్పుతోనూ పిండి కొంత మేర పులుస్తుంది.

కేకుల కోసం అయితే గుడ్లు లేదంటే ఫ్లాక్స్ జెల్ ను ఉపయోగించుకోవచ్చు.

బేకింగ్ ఉత్పత్తుల కోసం అయితే ఈస్ట్ అనే రైజింగ్ ఏజెంట్ ను వాడుకోవాలి.

# సాయి పల్లవి ఎప్పుడు కనిపిస్తుంది..?



కథలను ఎంపిక చేసుకోవడమే కాదు వాటిలో తన అభినయంతో అలరిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది సహజ నటి సాయి పల్లవి. మలయాళ ప్రేమమ్ తో అదరగొట్టిన అమ్మడు తెలుగులో ఫిదా అంటూ మొదలు పెట్టి లేటెస్ట్ గా వచ్చిన తండేల్ వరకు సాయి పల్లవి సినిమాలో ఉంటే ఆ లెక్క వేరే అనేలా క్రేజ్ తెచ్చుకుంది. ప్రతి సినిమాలో తన పాత్రతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తూ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తుంది అమ్మడు. ఐతే తండేల్ తో సూపర్ హిట్ అందుకున్న సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఏం చేస్తుందో అని ఆడియన్స్ ఎగ్జైట్ అవుతున్నారు.

సాయి పల్లవి ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తుంది. అక్కడ ఏక్ దిన్, రామాయణం కథలతో అలరించబోతుంది. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక తప్పకుండా సాయి పల్లవి బాలీవుడ్ లో కూడా బిజీ అవుతుందని చెప్పొచ్చు. ఇక సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మళ్లీ ఇప్పుడప్పుడే చూడటం కష్టమని అనిపిస్తుంది. ఎందుకంటే ఆమెకు నచ్చే కథలు రావట్లేదని టాక్.సాయి పల్లవి ని ఊహించుకుని కథలు రాసే రేంజ్ కి ఆమె వెళ్లినా కొన్ని కథలు విన్నా కూడా అవి అంతగా ప్రభావం చూపించట్లేదని చెప్పి నో చెప్పేసిందట. అందుకే సాయి పల్లవి ఓకే చెప్పింది అంటే సినిమా సూపర్ హిట్ అన్నట్టే ఫిక్స్ అవ్వొచ్చు. ఇదిలా ఉంటే నితిన్ హీరోగా బలగం వేణు డైరెక్షన్ లో నెక్స్ట్ ఎల్లమ్మ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో టైటిల్ రోల్ లో సాయి పల్లవిని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు.దిల్ రాజు సినిమా కాబట్టి సాయి పల్లవి నో చెప్పే ఛాన్స్ లేదు. సో ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లే ఛాన్స్ ఉండగా నెక్స్ట్ ఇయర్ సాయి పల్లవిని తెర మీద చూసే ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ సాయి పల్లవి ఆ సినిమా చేయకపోతే మాత్రం ఆమెను తెలుగు తెర మీద మరింత లేట్ గా చూసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. నితిన్ తో సాయి పల్లవి ఇదివరకు కూడా ఈ కాంబో చేయాల్సింది కానీ కుదరలేదు. మరి ఎల్లమ్మకు సాయి పల్లవి సైన్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ లో తప్ప సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఎక్కడ కమిట్ అవ్వలేదు. మరి అమ్మడు ప్లానింగ్ ఎలా చేస్తుందో కానీ అమ్మడి ఫ్యాన్స్ మాత్రం సాయి పల్లవి ఎంత త్వరగా సినిమా చేస్తే అంత త్వరగా చూసేయాలని ఆసక్తిగా ఉన్నారు.



తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు

# నాగ చైతన్య మరో ప్రేమకథ..?



తండేల్ తో సూపర్ సక్సెస్ అందుకున్నాడు అక్కినేని హీరో నాగ చైతన్య. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విషయంలో ముందు నుంచి అంచనాలు ఉన్నాయి. ఐతే వాటికి తగినట్టుగానే సినిమా ఉండటంతో సినిమా సూపర్ హిట్ అందుకుంది. ముఖ్యంగా నాగ చైతన్యని 100 కోట్ల క్లబ్ లో నిలబెట్టింది తండేల్ సినిమా. సినిమాలో చైతన్య, సాయి పల్లవి జోడీ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. తండేల్ తర్వాత నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు.

నాగ చైతన్యతో కార్తీక్ దండు మరో థ్రిల్లింగ్ కథతో రాబోతున్నాడని తెలుస్తుంది. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుండగా చైతు నెక్స్ట్ సినిమా ప్లానింగ్ కూడా సెట్ రైట్ అవుతున్నట్టు తెలుస్తుంది. నాగ చైతన్య కార్తీక్ దండు సినిమా తర్వాత మరోసారి ప్రేమకథతో రాబోతున్నాడని టాక్. ఈమధ్యనే ఒక డైరెక్టర్ చెప్పిన కథకు నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.అక్కినేని హీరోలు లవ్ స్టోరీస్ తీస్తే ఆ లెక్క వేరేలా ఉంటుంది. ఇప్పటికే చైతన్య కెరీర్ లో ఎన్నో లవ్ స్టోరీస్ చేశాడు. నెక్స్ట్ లవ్ స్టోరీ కూడా బాగుంటుందని అంటున్నారు. అంతేకాదు సినిమా ప్రేమ కథ అయినా అన్ని వర్గాల ఆడియన్స్ మెప్పించేలా కథ కథనాలు ఉంటాయని అంటున్నారు. తండేల్ సినిమాతో కెరీర్ లో కొత్త ఉత్సాహం తెచ్చుకున్న చైతన్య ఎలాంటి సినిమా అయినా సరే కష్టపడితే తప్పకుండా ప్రతిఫలం సాటిస్ఫైడ్ గా ఉంటుందని ప్రూవ్ చేశాడు.అందుకే ఇక చేయబోయే సినిమాలకు కూడా అదే ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యాడు. కార్తీక్ దండు సినిమా కూడా థ్రిల్లర్ జోనర్ లో పాన్ ఇండియా అటెంప్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా గురించి కూడా స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమాటోగ్రఫీ, సౌండింగ్ అంతా కూడా ఈ సినిమాకు వేరే లెవెల్ లో ఉండబోతాయని అంటున్నారు.సినిమాలే కాదు నాగ చైతన్య వెబ్ సీరీస్ లతో కూడా సర్ ప్రైజ్ చేస్తున్నాడు. ధూత సీరీస్ తో సూపర్ సక్సెస్ అందుకున్న చైతన్య ఆ సీరీస్ సీజన్ 2 లో కూడా అదరగొట్టబోతున్నాడు. అక్కినేని హీరోల్లో ఫ్యాన్స్ ని సినిమా వెంట సినిమాతో అలరిస్తూ ఆడియన్స్ కి దగ్గర అవుతున్నాడు నాగ చైతన్య.



కృతి శెట్టి గ్లామర్ లుక్స్

## ఆ సినిమా నేనెందుకు చేయలేదా అని బాధపడుతున్నా: కిరణ్ అబ్బవరం



క సినిమాతో కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్నాడు టాలీవుడ్ యంగ్ టాలెంట్ కిరణ్ అబ్బవరం. ఎవరూ ఊహించని క్లైమాక్స్ తో ఆడియన్స్ ను కట్టిపడేసిందా చిత్రం. క తర్వాత కిరణ్ నుంచి వస్తున్న సినిమా దిల్ రూబా. వాస్తవానికి క సినిమా కంటే ముందే దిల్ రూబా సినిమా రావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల క ను ముందు రిలీజ్ చేశారు.ఇప్పుడు దిల్ రూబా రిలీజ్ కు రెడీ అయింది. మార్చి 14న దిల్ రూబా ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వకరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో రుక్సార్ థిల్లాన్ హీరోయిన్ గా నటించగా, ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, సాంగ్స్, ట్రైలర్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్ర ప్రమోషన్స్ లో కిరణ్ సినిమా గురించి, తన వ్యక్తిగత విషయాల గురించి పలు ఆసక్తికర అంశాలను వెల్లడించాడు. అయితే కిరణ్ ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు నిర్మాతగా కూడా సినిమాలు తీస్తాడనే విషయం తెలిసిందే. క సినిమా కూడా అతని సొంత బ్యానర్ లో రూపొందిన సినిమానే. ఇక అసలు విషయానికొస్తే కిరణ్ ప్రస్తుతం తన సొంత బ్యానర్ లో ఓ సినిమాను రూపొందిస్తున్నాడట. ఆ సినిమా గురించి చాలా ఎగ్జైట్ అవుతున్నాడు కిరణ్.ఆల్రెడీ ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ చాలా సైలెంట్ గా జరుగుతుందని త్వరలోనే అనౌన్స్‌మెంట్ ఉండే అవకాశముందని చెప్పిన కిరణ్, కొన్నాళ్ల కిందట విన్న ఒక కథ తనకు బాగా నచ్చిందని, తన బ్యానర్ లో చేయడానికి బావుంటుందనిపించి దాదాపు ఏడాదిన్నరగా దానిపై వర్క్ చేసి సినిమాను ఓకే చేశామని సెట్స్ పైకి తీసుకెళ్లామని, కానీ మధ్యలో తమ టీమ్ మొత్తం క సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమాకు బ్రేక్ వచ్చిందని తెలిపాడు.పీరియాడిక్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం కుప్పంలో తీశారని, తెలుగు, తమిళం, కర్ణాటక అంతా బ్లెండ్ అయిన ఫ్లేవర్ లో సినిమా ఉంటుందని, ఆ కథ తనకు చాలా నచ్చిందని, సినిమాకు సంబంధించిన కొంత ఫుటేజ్ కూడా చూశానని, చాలా బాగా వచ్చిందని చెప్పిన కిరణ్, ఆల్మోస్ట్ షూటింగ్ అయిపోయిందని చెప్పాడు. అంతేకాదు, ఆ సినిమా తానెందుకు చేయలేకపోయానా అని బాధపడుతున్నానని, అంత బాగా ఆ సినిమా కథకు తాను కనెక్ట్ అయ్యానని కిరణ్ చెప్పుకొచ్చాడు. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? ఎవరు నటిస్తున్నారనే విషయాన్ని మాత్రం కిరణ్ రివీల్ చేయలేదు.